# సైకో

గంటి వెంకటరమణ

**'మనూ!**


ఎక్కడున్నా వెంటనే గీతా హాస్పటల్ లో చావుబ్రతుకుల మధ్య పెనుగులాడుతున్న విశాల్ ని చూసేందుకు రా! నీ కోసం కలవరిస్తున్నాడు.' అన్ని ప్రముఖ పత్రికలలో ఈ వార్త ప్రచురించడం జరిగింది.

"అసలీ మనూ ఎవరో, ఏమిటో?" అన్నాడు ఇన్‌ఛార్జ్ డాక్టర్ పురుషోత్తమ్.

"పాపం ... ఏ క్షణాన ప్రాణం పోతుందో!" జాలిపడ్డాడు అసిస్టెంట్ సర్జన్ త్రిపురారి.

ఫక్కున నవ్వాడు పురుషోత్తమ్.

"అరె... మీరు నవ్వుతున్నారా!" ఆశ్చర్యంగా చూశాడు




అతనివైపు త్రిపురారి.

"ఈ ప్రేమ కథలుంటాయి చూడు, త్రిపురారీ! ఇవన్నీ వట్టి ట్రాష్! ప్రేమా, దోమా ... ఇలాంటివి ఏమీ లేవు. అదో మానసిక రుగ్మత. మనసులో ఓ ఇష్టాన్ని మామూలుగా ప్రవేశించేట్లు ఆ టైమ్, లేదా ఆ సిట్యుయేషన్ అబ్బ ... ఆ సందర్భం కలిసివస్తుంది. అంతే! ఆ ఇష్టాన్నుంచి తప్పించుకోరు. వేరే వ్యాపకం ఉండదు. ఆ మనసుపడ్డ వ్యక్తికోసం తిండీ తిప్పలూ కూడా మానేస్తారు. జబ్బు .... కేవలం ఇదో రోగం!

అందుకే ప్రేమ గురించి జాలిపడినా, ఎవరైనా చెప్పినా నాకు నవ్వొస్తుంది!"

తన సీనియర్, తనకంటే పెద్దవాడు, తన బాస్ ... చేయి తిరిగిన డాక్టరు, జీవితాన్ని కాచివడబోసిన సైక్రియాటిస్ట్! అతనా విధంగా చెబుతుంటే రెప్ప వేయడం మరచిపోయి చూస్తూండిపోయాడు త్రిపురారి.

"ప్రేమ అంటే మీ దృష్టిలో కేవలం మనసు ఇచ్చి పుచ్చుకోవడం ... ఐ మీన్ బోయ్ మీట్ గర్ల్, లేదా మాన్ మీట్ వుమన్ ... అంటారాండీ!" అని అడిగాడు.

"ఖచ్చితంగా! సందేహమేమీ లేదు. ఇదో ఆకర్షణ. ఆపోజిట్ సెక్స్ అట్రాక్షన్. విభిన్న జాతుల, లింగాల ఆకర్షణ!"

"రామ రామ ...! దారుణంగా అంటున్నారు, సార్!" త్రిపురారికి బాధేసింది. "ఎదుటి వ్యక్తిని అంత తేలికగా అంచనా వేయడం, గడ్డిపరకలా తీసేయడం మంచిది కాదేమో ... అందులో చావుబ్రతుకుల మధ్య....!" ఆపేశాడు.

"ఓకే... ఓకే! మీరు చెప్పింది ఒప్పుకుంటాను. ఐ హేవ్ నో రైట్ టు సే! నాకే అధికారం లేదు ఆ వ్యక్తిని అనేందుకు. అయినా అంటాను. ఎందుకో తెలుసా, వీళ్లూ ఓ రకం అయిన బెగ్గర్స్!"

"బాప్‌రే! మీ రేమంటున్నారు?" త్రిపురారి ఆ విమర్శఘాతుని తట్టుకోలేక కుర్చీలో అసౌకర్యంగా కదులుతున్నాడు.

పురుషోత్తమ్ మరోసారి నవ్వాడు. "మనం కారులో గోల్కొండ చౌరస్తా వెళ్తూంటాం. రెడ్‌లైటు మనల్ని ఆపేస్తుంది. డ్రైవింగ్ సీటు దగ్గరకి వచ్చి చేతిలో రోజుకో దేవుడి ఫొటోతో అడుక్కుంటారు. కాళ్లూ చేతులూ దృఢంగా ఉంటాయి. అయినా మానసిక రోగం. ఒళ్లు వంచి పని చేయరు. అడుక్కుంటారు ... మన హాస్పిటల్‌లో జాబ్ ఇస్తానన్నా రారు వాళ్లు ... ఆ సుఖం తప్ప మరే ధ్యాసా ఉండదు. ఐ హేట్ దీజ్ పీపుల్! నాకు అసహ్యం వాళ్లంటే!"



పురుషోత్తమ్‌కి కొన్ని సిద్ధాంతాలున్నాయి. ప్రతి నెలా ఓ పేద రోగికి ఉచితంగా వైద్యం చేస్తాడు. లక్షలు సంపాదిస్తాడు. కొంత దానధర్మాలు చేస్తాడు. అతనింటికి వెళ్లే అవకాశం త్రిపురారికి రాలేదు. ఈమధ్యే ఓసారి వెళ్లి చూడాలనే కోరిక కలుగుతోంది. అడగకుండా వెళ్లడంలాంటిదే పిలవకుండా వెళ్లడం.

"వాళ్లకీ, విశాల్‌కీ పోలికేమిటో చెప్పండి."

"కమింగ్ టు ద పాయింట్! అదే .... అదే తరహా డబ్బు బిక్షగాళ్లూ, ప్రేమభిక్షగాళ్లూ ...! వెరైటీ. ఏ రాయి అయితేనేం?" పురుషోత్తమ్ ఓసారి ఊపిరి పీల్చుకున్నాడు. "విశాల్ ఫాదర్ కూడా చెప్పి ఉంటాడు ఆ 'మనూ'ని పెళ్లి చేసుకోకు. నీకు మంచి సంబంధం చూస్తాను అని. అప్పట్లో విని ఉండడు. ఇప్పుడు చూడు, అరవై ఏళ్లుంటాయి. 'మనూ! మనూ!' అని ఏడుస్తున్నాడు. చక్కగా, తండ్రి చెప్పిన సంబంధం చేసుకుని ఉంటే ఇంత డబ్బున్న మనిషి ఎంత సుఖపడేవాడో కదా! ప్చ్... ఏం చేస్తాం! వీళ్లు మారరు. ఇంతే! ఇప్పుడా మనూ పేపర్ చూసి వస్తుంది. రాగానే సీను ..."



త్రిపురారికి నవ్వొచ్చింది. చిన్నగా పెదవులమీదకి తెచ్చుకున్నాడు.

పురుషోత్తమ్ ముందుకు జరిగి, ఉత్సాహంగా "చూడు, నీక్కూడా నవ్వొస్తోంది! ఇట్స్ ఫాక్ట్! నే నెప్పుడూ పచ్చి నిజాలే చెబుతాను. అందుకే నువ్వు సబ్‌కాన్షస్‌లో నా అభిప్రాయాన్ని ఒప్పుకుంటున్నావు."

"చెప్పండి!" త్రిపురారికి సస్పెన్స్ కథలా తోచింది.

"ఆఁ, ఇంతకూ మనం ఎంతవరకూ వచ్చాం?"

"అదే ... మంచం దగ్గరికి మనూ వస్తుంది. రాగానే సీన్..."

"ఆఁ, కరెక్ట్! రాగానే ఏడుస్తుంది. బహుశా

## అలా చల్లబరచాలి!

తన అందచందాలను ప్రదర్శిస్తూ తమిళనాట సక్సెస్ హీరోయిన్‌గా వెలుగుతున్న సిమ్రాన్, కోరియోగ్రాఫర్ రాజుసుందరం (ప్రభుదేవ అన్నయ్య) చాలాకాలం నుంచీ గాఢంగా ప్రేమించుకుంటున్నారు. కానీ ఈ మధ్య వీళ్లిద్దరికీ గొడవొచ్చింది. అదేమిటంటే, ఇద్దరూ కలిసి స్విట్జర్లాండ్‌లోని సుందరప్రదేశాలను చూసివచ్చారు. ఆ తరువాత చెన్నయ్‌లో జరుగుతున్న ఓ తమిళచిత్రం తాలూకు షూటింగ్‌లో పాల్గొనడానికి వెళ్లింది సిమ్రాన్. అప్పుడే ఆమెనోసారి చూడాలనిపించింది రాజుకు. ఆమెను పలకరించాలని వెళ్లాడు. అప్పుడు ఎక్స్‌పోజ్ చేసే దృశ్యం కనుక దానికి తగిన కాస్ట్యూమ్‌లో వుంది సిమ్రాన్. ఆమె వేషం చూసి చిర్రెత్తుకొచ్చిన రాజు, "ఇకనుంచీ ఇలాంటి డ్రెస్సులు వేసుకుని నటించడానికి వీల్లేదంతే!" అని గట్టిగా మందలించాట్ట. ఆమె జడిసిపోయి, "సర్లే, ఇకనుంచీ చెయ్యను. ఇప్పటికి దీన్ని పూర్తి కానియ్యి. ప్లీజ్, నా మాట విను. గట్టిగా అరిచి నా పరువు తియ్యకు!" అని బతిమలాడి అతన్ని ఐస్ చేసి పంపిందట. సినీప్రేమికుల జీవితం కాస్త కష్టమే!

007

కాళ్ల దగ్గర కూర్చుని ఆ పాదాలు పట్టేసుకుంటుంది. ఏడుస్తుంది విశాల్ ... విశాల్... అంటూ. అతను చాలాసేపటి వరకూ పిలుపు అందుకోడు. మెల్లగా కళ్లు తెరచి ఆమెను చూస్తాడు. అంతే క్లైమాక్స్.... తల వాల్చేస్తాడు. దేర్ ఎండ్స్ ద మేటర్! చచ్చిపోతాడు!" చెప్పాడు పురుషోత్తమ్.

"దారుణం!" త్రిపురారి భయపడలేదు. "మీరు చిన్నపిల్లల్లా సినిమాలు చూసి బొత్తిగా దర్శకుడి లెవెల్లో ఆలోచిస్తున్నారు. ఇది తప్పండి!"

"జరిగేది తు.చ. తప్పకుండా అంతే, బ్రదర్!"

"సార్!" సిస్టర్ పరుగెత్తుకుంటూ వచ్చేసింది. "రూమ్ నంబర్ సెవెన్‌లో పేషంట్ అనీజీగా కదులుతున్నాడు. మీరు రండి!" అంది.

పురుషోత్తం "పద!" అన్నాడు. త్రిపురారి లేచాడు. అతనితోబాటు లేచి అతని వెనకే వెళ్లాడు. ఆ కుర్చీలోంచి లేవగానే అతను ప్రఖ్యాత సైకియాట్రిస్ట్, సిన్సియర్ అండ్ ఎఫీషియంట్ డాక్టర్‌లోకి పరకాయ ప్రవేశం చేశాడు. వడివడిగా కదులుతూంటే ఆ వరండాలో శబ్దం ప్రతిధ్వనిస్తోంది. అతను వస్తుంటే చావు అంచుల చివర ఉన్నవాళ్లు కూడా రెండు చేతులూ జోడించి దండం పెట్టి ఆశగా చూస్తారు. ఆయన తమపాలిట 'యమపాశాన్ని' లాగిపారేసే దేవుడే అని. అంత నమ్మకం! అసలాయన హస్తవాసే అటువంటిది.

విశాల్ మంచంమీదే కదులుతున్నాడు పెనుతుఫానుకు ఊగిపోయే ఊడల మర్రిలా ...! ఏం బాధో ... ఏమీ చెప్పలేడు. సగం అపస్మారక స్థితిలో ...

"ఏమైంది?" పక్కనే ఉన్న బంధువులు అడుగుతున్నారు. అతని పక్కన ఉన్న పెద్దమనిషి సమీప బంధువైవుంటాడు. అతను కూడా ఏడుస్తున్నాడు.

"బంగారం ముద్దలు తినగలమా సార్! మా విశాల్ బతకాలి! వాడికేమైంది డాక్టర్... అసలేం జబ్బు?"

పురుషోత్తమ్ మౌనంగా ఉండిపోయాడు. ఆ తరువాత త్రిపురారికి చెప్పాడు. త్రిపురారి అతన్ని క్షుణ్ణంగా పరిశీలించి డాక్టర్ చెప్పిన ఇంజక్షన్ ఇచ్చాడు. మరో పది నిమిషాల తర్వాత నిద్రలోకి జారిపోయాడు విశాల్.

రోజూ పేపర్ బంధువు వస్తుందేమో అని విశాల్‌కంటే ఎక్కువగా ఎదురు చూస్తున్నారు డాక్టర్లిద్దరూ. త్రిపురారికి చాలా థ్రిల్లింగ్‌గా, ఉత్కంఠగా ఉంది. గొప్ప భావకుడూ, కథకుడూ, పరిశీలకుడూ అయిన పురుషోత్తమ్‌లో అటువైపు మనిషిని చూస్తున్నాడు.

ఖరీదైన ఆ హాస్పటల్‌లో అడ్మిషన్ అనేదే గొప్ప విషయం. అటువంటి హాస్పటల్‌లో చికిత్సకి వచ్చాడంటే విశాల్ ఎంత ధనవంతుడో ఊహించుకోవచ్చు). రోజూ రెండు మూడు కార్లు వస్తాయి. ఒకళ్ల తర్వాత ఒకళ్లు షిఫ్ట్ ఉద్యోగుల్లా అతన్ని కాపలా కాస్తూంటారు.

పురుషోత్తమ్‌కి కొన్ని సిద్ధాంతాలున్నాయి. ప్రతి నెలా ఓ పేద రోగికి ఉచితంగా వైద్యం చేస్తాడు. లక్షలు సంపాదిస్తాడు. కొంత దానధర్మాలు చేస్తాడు. అతనింటికి వెళ్లే అవకాశం త్రిపురారికి రాలేదు. ఈమధ్యే ఓసారి వెళ్లి చూడాలనే కోరిక కలుగుతోంది. అడగకుండా వెళ్లడంలాంటిదే, పిలవకుండా వెళ్లడం.

త్రిపురారి మనసులో మాట లాగేసుకున్నట్లు "మా ఇంటికి రండి, మిస్టర్ త్రిపురారీ!" అని పిలిచాడు.

ఆశ్చర్యపోయాడు త్రిపురారి. అడిగిందే తడవుగా బయలుదేరాడు.

"మీ కారు ఉంచేయండి, మళ్లీ మనం వస్తాం. అప్పుడు తీసుకువెళ్లురుగాని!" అని చెప్పాడు డాక్టర్ పురుషోత్తం.

"ఈ రోజు మీ డ్యూటీ లేదు. వసంతపాటిల్ వస్తాడు!" అని చెప్పాడు త్రిపురారి.

"ఫిర్ భీ ... నే నివాళ వస్తాను!" దృఢంగా అన్నాడు డాక్టర్.

త్రిపురారికి అర్థం అయింది. ఈ రాత్రి విశాల్‌కి చివరి రాత్రి అని. బంజారాహిల్స్‌లో ప్రవేశించింది పురుషోత్తం కారు. రోడ్డు మలుపు తిరగగానే విశాలమైన భవంతి గేట్లు తెరుచుకున్నాయి. విమానంలాంటి విదేశీ కారుని మరపించేసే స్వదేశీ కారు ఆ ప్రాంగణంలోకి రాగానే గూర్ఖా, తోటమాలి, అటెండర్ పరుగెత్తుకు వచ్చి నమస్కారం చేసి పక్కకి తప్పుకున్నారు. కారు దిగి తిన్నగా తన గదిలోకి తీసుకువెళ్లాడు పురుషోత్తం.

ఆ గది ముచ్చటగా ఉంది. గోడకి సప్తాశ్వాలు పెయింటింగ్ ఉంది. దుమ్మురేపుతున్నాయి అవి. పంచకళ్యాణి గుర్రాలు.

"ఉదయించే సూర్యుడి ముందువే బావుంటాయి. అస్తమయం అంటే ఇంతే సంగతులు అని అర్థం!" అన్నాడు పురుషోత్తం.

ఉలిక్కిపడ్డాడు త్రిపురారి. "మీ క్కూడా సెంటిమెంట్లు ఉన్నాయి...!"

"మరి నేనే గీశానుగా!"

"ఓహో .... అద్భుతం!" తబ్బిబ్బు అయ్యాడు త్రిపురారి. గోడకి ఓవైపు మొత్తం టైల్స్ ఉన్నాయి. ఇల్లు పాలరాయితో తాపడం చేసినది



## అమ్మ కరిష్మా!

'బీవీ నంబర్ వన్' చిత్రంలో ఇద్దరు హీరోయిన్లలో కరిష్మ ఒకతె. ఆ చిత్రం చూసిన ఆమె అభిమానులు-అందరూ స్త్రీలే -చాలా ఉత్తరాలు రాశారట. "ఆ పాత్ర విభిన్నమైనదని నాకు తెలుసు. అందుకే ఒప్పుకున్నాను. ఆ చిత్రం తరువాత బోలెడన్ని కంపెనీలు నాకు చీరలకు మోడల్‌గా చేయమని అవకాశాలిచ్చారు. ఆ చిత్రంలో నా నటన చూసిన నా అభిమానులు చాలామంది నాకు రాసిన ఉత్తరాల సారాంశం ఏమిటంటే, వాళ్లా చిత్రం చూట్టం వల్ల వారికి నా వల్ల ఎంతో మేలు చేశానట. వారికి నా పాత్ర వల్ల లభించిన స్ఫూర్తితో వారి జీవితాలను దిద్దుకున్నారట. వాళ్లంతా తమను బాధలు పెడుతున్న కుటుంబసభ్యుల మీదికి తిరగబడి తమ జీవితాలను మార్చేసుకున్నారట. ఇక వేరే అవార్డులెందుకు నాకు? ఇదే పెద్ద అవార్డు కాదా?" అంటూంది కరిష్మ. భేష్ కరిష్మా!

ఎస్.

.... అడుగడుగునా 'సొగసు చూడతరమా!' అంటోంది.

కూల్‌డ్రింక్‌తోబాటు లిక్కర్ కూడా ...

"నో థాంక్స్!" చెప్పాడు త్రిపురారి.

"నేను కొంచెం పుచ్చుకోనా?" పురుషోత్తమ్ కన్నుగీటి నవ్వాడు.

"ఓ ఎస్!" త్రిపురారి అన్నాడు.

అరగంటలో 'పురుషోత్తం' కాదు, 'కళానిధి' అని తెల్సుకున్నాడు త్రిపురారి.

తిరిగి బయలుదేరుతుంటే "ఇల్లు, అదీ అద్భుతం!" అన్నాడు త్రిపురారి దీర్ఘం తీసి.

"థాంక్యూ!" చెప్పాడు పురుషోత్తం జవాబుగా.

కారులో బయలుదేరుతుంటే త్రిపురారి "ఇంత పెద్ద ఇంట్లో..."

"మిసెస్ పుట్టింటికి వెళ్లింది!" అడగకుండానే జవాబు చెప్పాడు.


"మీకు టెలీపతీ తెలుసా?" అనుమానం వేసింది త్రిపురారికి.

బదులుగా పురుషోత్తం నవ్వాడు. వీళ్లు వెళ్లేసరికి హాస్పటల్ కోలాహలంగా ఉంది. ఏమైంది. పేషెంట్ గానీ ... అనుకున్నారు ఇద్దరూ.

వాతావరణం చిత్రంగా ఉంది. ఇద్దరూ లోపలకి నరుగెత్తినంత పని చేశారు.

మంచానికి చేరగిలబడి ఊపిరి నెమ్మదిగా తీసుకుంటున్నాడు విశాల్. అతని దగ్గర తల దించుకుని నిలబడి ఉన్నాడు కొత్త వ్యక్తి.

డాక్టర్‌ని చూస్తూనే విశాల్ చెప్పాడు




"డాక్టర్... వీడు ... వీడు నా సవతి తమ్ముడు. ఛ ... నా తమ్ముడు, డాక్టర్! నా ఆస్తి.. మా అన్నకి చెందినదనీ, నేనేమీ కాననీ వెళ్లిపోయాడు ... ఇడియట్!" చెప్పుకుపోతున్నాడు విశాల్. "నా మనోహర్ ... నా బిడ్డ డాక్టర్! వీడికి రోషం ఎక్కువ!"

"సారీ అన్నా...!" ఏడుస్తున్నాడు మనోహర్.

త్రిపురారి చిన్నగా నవ్వాడు.

మృత్యువు పారిపోయింది.

పురుషోత్తం గంభీరంగా తన గదిలోకి వెళ్లాడు. వెనుకే త్రిపురారి.

మరోసారి త్రిపురారి నవ్వాడు.

"మిస్టర్ త్రిపురారీ!" కోపం వచ్చింది పురుషోత్తమ్‌కి.

సర్దుకున్నాడు త్రిపురారి.

"మీరు నా వైపు వ్యంగ్యంగా చూడనవసరం లేదు. మానసిక రోగులు లక్షల రకాలు ... అసలైన మానసిక రోగిని నేను!" గుండెమీద చేత్తో చరుచుకుంటూ "యు నో .... నేనూ ... నా ప్రేమ కథని నేను రకరకాల కోణాల్లోంచి చెప్పగలను ... ఒప్పుకుంటారా .... ఒప్పుకుంటారా!"

త్రిపురారి నిర్ఘాంతపోయి తేరుకునేసరికి అతని కళ్లు నీళ్లల్లో తారాట్లాడుతున్నాయి. అతను పురుషోత్తమ్‌ని చూడలేక కళ్లు దించుకున్నాడు.

■

## ఇ-మెయిల్ ఫ్రెండ్స్!

ఇం కెవరో కాదండీ! ఇటీవలే మళ్లీ మిత్రురాళ్లయిన నేపాలీసుందరి మనీషాకోయిరాలా, టబ్బూ-వీళ్లిద్దరే! రోజూ విపరీతంగా ఒకరికొకరు ఇ-మెయిల్‌లో సమాచారాలు పంపించేసుకుంటున్నారట మాన్య, టబ్బూ. అంతటితో ఆగక, తరచుగా కలుసుకుంటున్నారటకూడా. అదెక్కడనుకుంటున్నారు? మన ఆంధ్రరాజధాని హైదరాబాదు నగరంలోనే! ఏ హోటల్లోనో తెలిస్తే వెళ్లి చూద్దామనుకుంటున్నారు కదూ? ఏ హోటల్లోనూ కాదు, మన యువసమ్రాట్ నాగార్జున ఇంట్లోనే! అన్నట్టు 'క్రిమినల్' చిత్రంలో మనీష నాగ్‌కు హీరోయిన్ కదూ, గుర్తుందా? సినీనటీమణులక్కూడా ప్రయివేటు లైఫులుంటాయని నిరూపిస్తున్నారు కదూ ఈ ఇద్దరూ? ఈ మాటు వచ్చినప్పుడు అభిమానులు కలవగలరేమో ప్రయత్నించండి!

ఎస్.

